క్లుప్తంగా

టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



మురళిని సన్మానిస్తున్న శివకుమార్

నల్లగొండ టౌన్: టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియామకమైన ఎన్‌డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ నాగిళ్ల మురళిని శనివారం కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్ శాలువాతో సన్మానించారు. నష్టాల బాటలో ఉన్న ఎన్‌డీసీఎంస్‌ను అభివృద్ధి బాటలో పయనించేలా మేనేజర్‌గా మురళి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి కొండల్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌కు కళారత్న అవార్డు



అవార్డును అందుకుంటున్న కిషోర్‌కుమార్

నల్లగొండ టౌన్: తబలా వాయిద్యకారుడిగా, గాయకుడిగా, వివిధ రంగాల్లో సేవలను అందించినందుకు గాను నల్లగొండ పట్టణానికి చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ ఏఎస్‌ఐ పల్లె కిషోర్‌కుమార్ శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలాచారి చేతుల మీదుగా కళారత్న అవార్డు అందుకున్నారు. కిషోర్‌కుమార్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గాను భారతీయ లలిత కళా ఉత్సవ్ సంస్థ అవార్డును ప్రదానం చేసింది. ఆయన ఇప్పటి వరకు అనేక సంస్థల నుంచి వివిధ రకాల అవార్డులను అందుకున్నారు. కార్యక్రమంలోగాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, చిలుముల బాల్‌రెడ్డి, రోయ్యూరి ఆశ్రిత, బాల్‌సన్‌నాయక్,శేషసాయి, మాగంటి ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మంత్రి పరామర్శ



సైదిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

కనగల్: మండలంలోని బాబాసాహెబ్‌గూడెంలో ఇటీవల విద్యుదాఘాతంతో కాంగ్రెస్ నాయకుడు నల్లబోలు సైదిరెడ్డి మృతిచెందాడు. శనివారం జరిగిన సైదిరెడ్డి దశదినకర్మకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైదిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, మందడి రామచంద్రారెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, భిక్షం యాదవ్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

పీర్ల కొట్టం నిర్మాణానికి రూ.లక్ష విరాళం



నగదు అందజేస్తున్న ప్రమోద్ రెడ్డి

మునుగోడు: మండలంలోని చల్మెడ గ్రామంలోని పీర్ల కొట్టం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేసేందుకు రూ. లక్ష నగదును యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేకల ప్రమోద్ రెడ్డి శనివారం విరాళంగా అందజేశాడు. మండలంలోని ఎల్లగలగూడెం గ్రామానికి చెందిన ప్రమోద్ రెడ్డిని ఆ గ్రామానికి చెందిన కొందరు మొహర్రం ఉత్సవ కమిటీ సభ్యులు విరాళం కోరగా అందుకు ఆయన ముందుకు వచ్చి స్థలానికి అవసరమైన నగదును అందజేశాడు. కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య, నర్సింహ, శంకరయ్య, యాదయ్య, షేక్ జానీ, కొంక అంజయ్య, పెంటయ్య, కాశయ్య, నర్సింహ్మా, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామానికి చెందిన వడ్డెపల్లి నర్సింహకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు ఇటీవల దగ్ధమైంది. దీంతో సమిష్టి సేవా ఫౌండేషన్ సభ్యులు బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను శనివారం బాధితుడు నర్సింహకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ సభ్యులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం సౌకర్యం లేక ఇక్కట్లు

- మండలం మొత్తానికి రెండు గ్రామీణ బ్యాంకుల సేవలు
- నగదు విత్‌డ్రాకు తప్పని ఇబ్బందులు



నగదు విత్‌డ్రాకు కేతేపల్లి ఏపీజీవీ బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులు

కేతేపల్లి: మండలంలో ఏటీఎం సౌకర్యం లేక నగదు కోసం మండలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు వినియోగదారుల కోసం జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో ఏటీఎం కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ మండల వాసులకు మాత్రం ఆభాగ్యం కలగటం లేదు. అకౌంట్ పాసు పుస్తకం ప్రింటింగ్, స్టేట్‌మెంట్, నగదు జమ తదితర సేవలన్నీ నేడు డిజిటల్‌మయంగా మారాయి. కానీ ఇక్కడ కనీసం ఏటీఎంలు కూడా లేకపోవటంతో బ్యాంకుల ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో..

మండలంలో 16 పంచాయతీలు మరో ఐదు ఆవాస గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో 37 వేల జనాభా ఉంది. వీరిలో 25 వేల మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. కాగా మండలం మొత్తానికి రెండు గ్రామీణ బ్యాంకులు మాత్రమే సేవలు అందిస్తున్నాయి. జాతీయ బ్యాంకులు ఒక్కటి కూడా లేవు. ఒకటి మండల కేంద్రంలో కాగా మరొకటి భీమారంలో ఉంది. ఈరెండు బ్యాంకులకు సంబంధించిన ఒక్క చోట కూడా ఏటీఎం లేదు. రెండే రెండు బ్యాంకు లు ఉండటంతో నగదు తీసుకోవటానికి ప్రజలు కష్టాలు పడాల్సి వస్తుంది.

15 కి.మీ వెళ్లాల్సిందే..

ఖాతాదారులకు ఏటీఎం కార్డులు ఇస్తున్న బ్యాంకు అధికారులు ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేయటంలో ఆసక్తి చూపటం లేదు. నగదు తీసుకోవాటానికి బ్యాంకులే దిక్కు కావటంతో నిత్యం గంటల కొద్ది బ్యాంకుల్లో బారులు తీరాల్సి వస్తుంది. మిగతా రోజుల్లో భాగానే ఉన్నా సెలవు దినాల్లో నగదు కావాలంటే ఇక్కట్లు పడాల్సిందే. దీంతో ఎక్కువగా రైతులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. రైతులు ధాన్యం గబ్బులను తీసుకోవటానికి సైతం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, రైతుబంధు డబ్బుల కోసం బ్యాంకులను ఆశ్రయిస్తున్నారు. రాత్రి వేళల్లో నగదు కావాలంటే 15 కి.మీ దూరం ఉన్న సూర్యాపేట, నకిరేకల్ పట్టణాలకు వెళ్ళాల్సి వస్తుంది. అధికారులు స్పందించి ఏటీఎం కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమయం వృథా



బ్యాంకులో నగదు తీసుకోవటానికి వెళ్తే గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి వస్తుంది. దీనికి సమయం వృథా కావటంతో సకాలంలో డబ్బులు తీసుకోలేక పోతున్నాము. డబ్బులు అవసరముంటే నకిరేకల్ పట్టణానికి వెళ్లాల్సి వస్తుంది.

–ఎ.సైదులు, కేతేపల్లి

ఇబ్బంది పడుతున్నాం



బ్యాంకు సెలవు రోజుల్లో నగదు తీసుకోవటం ఇబ్బందిగా ఉంది. రాత్రి సమయాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి తీసుకెళ్ళేందుకు డబ్బులు అవసరమైనప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎం సెంటర్ అందుబాటులో ఉంటే డబ్బు తీసుకునే అవకాశముంటుంది.

– బి.రవి, కేతేపల్లి

బ్యాంకు మిత్ర సేవలు అందిస్తున్నాం



బ్యాంకు పరిధిలోని అన్ని గ్రామాల్లో బ్యాంకు మిత్ర సేవలను అందిస్తున్నాము. రూ.30 వేల వరకు నగదు అక్కడే తీసుకోవటం, రూ.50వేల వరకు జమ చేసే వెసులుబాటు ఉంది. చిన్న మొత్తంలో నగదు అవసరమైన వారు బ్యాంకు వరకు వచ్చి ఇబ్బంది పడవద్దు.

–వెంకటేశ్వరావు, మేనేజర్, ఏపీజీవీబీ, కేతేపల్లి

నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

కేతేపల్లి: వానాకాలం పంటల సాగు కోసం మూసీ కుడి కాల్వకు నీటిని విడుదల చేయించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, రైతుసంఘం నాయకులు శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను కలసి వినతిపత్రం అందజేశారు. మూసీ ప్రాజెక్టులో ప్రస్తుతం 638 అడుగుల మేర నీరు నిల్వ ఉన్నందున సాగునీరు వస్తుందనే ఆశతో ఇప్పటికే వరినార్లు ఇప్పటికే పోసుకున్నారని సాగుకు సిద్ధమవుతున్నారని వినతిప్రతంలో తెలిపారు. నీటి విడుదల ఆలస్యమైతే నారు ముదిరిపోయి పంట దిగుబడిపై ప్రభావం చూపే ప్రభావముందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి విడుదలపై అధికారులు నేటి వరకు ఎలాంటి ప్రకటన చేయక పోవటంతో ఆయకట్టు రైతులు అయోమంలో ఉన్నారని పేర్కొన్నారు. నీటి విడుదలపై అధికారులు స్పష్టమైన ప్రకటన చేసి షెడ్యూలు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మందడి వెంకట్రాంరెడ్డి, రైతులు గుత్త మాధవరెడ్డి, బడుగుల నరేందర్, నంద్యాల సోమిరెడ్డి, జూలకంటి వెంకట్‌రెడ్డి, ముత్తయ్య, ప్రభాకర్‌రెడ్డి, బల్లయ్య, అనిల్, జోజయ్య పాల్గొన్నారు.

రైతు భరోసా సాయం అందించాలి



సర్వే నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

చిట్యాల: కౌలు రైతులకు రైతు భరోసా సాయం అందించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కౌలు రైతుల సమస్యలపై నిర్వహించిన సర్వే కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పంటల సాగు చేసే రైతులందరికి వయస్సుతో సంబంధం లేకుండా రైతు భీమా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు అర్రూరీ శ్రీను, ఆ సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు, రైతు సంఘం నాయకులు సుర్కంటి బుచ్చిరెడ్డి, లడే శ్రీను, మురాల అంజయ్య, బైరగొండి శివయ్య, లింగయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

శాలిగౌరారం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండ అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని భైరవునిబండ గ్రామానికి చెందిన వేముల పద్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శనివారం ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు చాడ సురేశ్ రెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి, చామల వహేందర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, గోదల వెంకట్‌రెడ్డి, జోగు శ్రీను, బట్ట లక్ష్మీనారాయణ, గౌర వీరయ్య, వేముల గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అహంకార మాటలు మానుకోకపోతే గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

శాలిగౌరారం: తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ అహంకార మాటలు మానుకోకపోతే గుణపాఠం తప్పదని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి హెచ్చరించారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. గాదరి కిశోర్ స్థాయిని మరిచి సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎన్నికల్లో ఓడించినప్పటికీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు బుద్ధి రాలేదని అన్నారు. మరోమారు సీఎం పట్ల అనుచితంగా మాట్లాడితే నియోజకవర్గంలో ఎక్కడ తిరిగినా గాదరి కిశోర్ తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విమర్శ కూడా స్వీకరించేలా ఉండాలే తప్ప ఆగ్రహాన్ని తెప్పించేలా ఉండవద్దన్నారు. ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో డీసీసీ నాయకులు అన్నెబోయిన సుధాకర్, గూని వెంకటయ్య, బండపల్లి కొమరయ్య, నోముల జనార్దన్, అల్లి సైదులు, అంజయ్య, ముత్తయ్య, భద్రయ్య, విజయ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



కట్టంగూర్‌లో శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న గంజి మురళీధర్

కట్టంగూర్ : అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడిన మండలకేంద్రంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన నేతన్న ఏలె శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. శనివారం మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి మాట్లాడారు. ప్రభుత్వం చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో ఉపాధి కరువై అప్పుల భారం మోయలేక నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే గతంలో ప్రకటించిన పథకాలు త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్ర, చేనేత బీమా పథకాలను అమలు చేయాలని, పేరుకుపోయిన వస్త్రాల నిలువలను కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొమ్మ రాములు, గంజి శంకరయ్య, బొమ్మ ప్రసాద్ ఉన్నారు.

ప్రతి కళాకారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

మునుగోడు: తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన ప్రతీ కళాకారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పందిరి సైదులు డిమాండ్ చేశారు. శనివారం మునుగోడులో నిర్వహించిన తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణలో అనేక మంది కళాకారులకు ఆకలితో అలమిటస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోడి భీమ్‌ప్రసాద్, వనం లింగయ్య, కోడి రాములు, జీడిమెట్ల రవీందర్, శివరాత్రి రాములు, గంట నగేష్, మేడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి డిపోలో బస్సుల సంఖ్య పెంచాలి

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోలో బస్సుల సంఖ్య పెంచాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు శనివారం వినతిపత్రం అందజేశారు. శనివారం నల్లగొండలో జరిగే కార్యక్రమానికి మంత్రులు హైదరాబాద్ నుంచి నల్లగొండకు వెళ్తూ మార్గమధ్యలో నార్కట్‌పల్లిలోని వివేర హోటల్ వద్ద నాయకులు వారికి స్వాగతం పలికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, కోమరబోయిన మల్లేషం, ఏల్లెందుల లింగస్వామి, తిరుగురు నగేష్ తదితరులు ఉన్నారు.

నీలగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం




సెంట్రల్ లైటింగ్ సిస్టం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ టూటౌన్: నీలగిరి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని గొల్లగూడెం నుంచి పెద్దబండ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డును రాజకీయం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, గోగుల శ్రీనివాస్, పున్న గణేష్, నాయకులు ఇబ్రహీం, ఖలీల్, సమద్ పాల్గొన్నారు.

న్యాయవాద పరిషత్ మిర్యాలగూడ అధ్యక్షుడిగా మల్లేశ్



మోదాల మల్లేశ్

మిర్యాలగూడ టౌన్ : న్యాయవాద పరిషత్ మిర్యాలగూడ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మోదాల మల్లేశ్‌ను నియమించారు. శనివారం నల్లగొండ కార్యాలయంలో నిర్వహించిన న్యాయవాద పరిషత్ సమావేశంలో ఈ విషయాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రావు ప్రకటించారు. ఈ సందర్భంగా మోదాల మల్లేష్ మాట్లాడుతూ తనను మిర్యాలగూడ న్యాయవాద పరిషత్‌కు అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మోదాల మల్లేశ్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు మేరెడ్డి నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కాల నాగరాజు, తసంయుక్త కార్యదర్శి దేవులపల్లి శ్రీనివాస్‌చారి, ప్రజాకార్యదర్శి నీల కంఠంహరిరామ కృష్ణలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వీఆర్‌ఓ వ్యవస్థను పునరుద్ధరించాలి



గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఓ సంఘం నాయకులు

నల్లగొండ రూరల్: వీఆర్‌ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ గ్రామీణ రెవెన్యూ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు శనివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి నల్లగొండలోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం తీసుకున్న విధానాల వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. వీఆర్‌ఓలు లేని కారణంగా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు తెలిపారు. ఖరీదైన భూములను భద్రంగా కాపాడామని, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా భూ సమస్య పరిష్కరించామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు జిల్లా వెంకటేశం, లింగయ్య,శ్రీనయ్య, సయ్యద్ హమీద్, సుజాత, సైదులు, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు రూ.25 వేల గౌరవవేతనం ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమంచిన వారికి హెల్త్‌కార్డులు, బస్‌పాస్‌లు, నెలకు 25 వేల పింఛన్ ఇవ్వాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్‌ముస్తఫా వినతిపత్రాలను అందజేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,ఉపాధి కోసం రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు. ఉద్యమంలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 10లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని కోరారు.

గీత కార్పొరేషన్‌కు పాలకవర్గం నియమించాలి



మంత్రులను సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు



ధర్మభిక్షం విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రులు



వినతిపత్రం అందజేస్తున్న గౌడ సంఘం ప్రతినిధులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా గౌడ సంఘం ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. శనివారం గౌడ విద్యార్థి వసతిగృహంలో మంత్రులు మాజీ ఎంపీ ధర్మభిక్షం విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రులను జిల్లా గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి కాశయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల శంకర్‌గౌడ్, కటికం సత్తయ్యగౌడ్, సురిగిమారయ్యగౌడ్, రేగట్టి సైదులు, కొప్పుకృష్ణ, బండారు గోవర్ధన్, సురిగియాదగిరి, కొండ జానయ్య, పుల్లెంల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి



నకిరేకల్ మండలం మర్రూర్‌లో ఈత మొక్కలను నాటుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం తదితరులు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. వనమహోత్సవంలో భాగంగా నకిరేకల్ మండలం మర్రూర్ గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శనివారం ఆయన ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలన్నారు. వాటిని కాపాడే బాధ్యత తీసుకుంటే భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మర్రూర్ గ్రామ మాజీ సర్పంచులు నకిరేకంటి నరేందర్, వలిశెట్టి స్వప్నశ్యాం, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, బచ్చుపల్లి గంగధర్‌రావు, ఏసుపాదం ఉన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభం

నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను శనివారం నకిరేకల్ ఎమ్మెలే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

రేపు నేత్ర పరీక్షలు

నల్లగొండ: నల్లగొండలోని పెన్షనర్స్ సామాజిక సేవా భవనంలో సోమవారం ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించనున్నట్లు పెన్షనర్స్ సంఘం ప్రచార కార్యదర్శి మందడి శంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేత్ర పరీక్షలను హన్మకొండలోని శరత్ నేత్ర వైద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత ఆపరేషన్లతో పాటు భోజన, రవాణా సదుపాయం కల్పించి గమ్యస్థానాలకు చేరవేస్తారని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నల్లగొండ రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆర్టీసీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని 2013 నుంచి బాండ్‌డబ్బులు ఇప్పించాలని, పని గంటల భారం తగ్గించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం నాయకులు చంద్రయ్య, విజయ్, కుమార్, భిక్షమయ్య, లింగయ్య, వెంకన్న, శంకర్, నర్సింహ, సుక్కు పాల్గొన్నారు.

కౌలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

చండూరు(గట్టుప్పల్) : కౌలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శనివారం గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్ పల్లి గ్రామంలో శుక్రవారం కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వే ప్రతినిధి బృందానికి కౌలు రైతులు సమస్యలు వివరించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రైతుబంధు, రుణమాఫీ, ప్రభుత్వమే అందజేయాలని సర్వే బృందానికి కౌలు రైతులు వివరించారు. కార్యక్రమంలో వల్లూరు శ్రీశైలం, బోయపల్లి పెద్ద మల్లయ్య,, రాచమల్ల వెంకటరెడ్డి, పబ్బు మారాయ్య, పగిళ్ల సైదులు,మాదగోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్: రిటైర్డు ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి జెల్లా శ్రీశైలం కోరారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల పదో తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులను మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగులకు రావల్సిన డీఏ , పీఆర్‌సీని అమలు చేయాలని కో రారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజవెల్లి సత్యం, కార్యదర్శి సుధాకర్, ఎస్. ఆంజనేయులు, ఎన్. రంగయ్య, ఎం. శేషారెడ్డి, రఘునాథం, జెల్లా పుల్లయ్య, మారోజు కేశవాచారి, రమేష్, మహేశ్వర్, రవిప్రసాదరావు, ఆజమ్ అలీ పాల్గొన్నారు.



విద్యార్థులను సన్మానిస్తున్న రిటైర్డు ఉద్యోగ సంఘం నాయకులు